



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 09-07-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 256 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించిన
## సీఎం జగన్ దంపతులు



వైఎస్ఆర్ జిల్లా: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. నేడు వైఎస్సార్ 72వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద సీఎం జగన్ అంజలి ఘటించి నివాళులు అర్పించారు. సీఎం జగన్ తన సతీమణి వైఎస్ భారతితో కలిసి వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ

తరువాయి 2లో..

## కృష్ణాబోర్డు సమావేశం వాయిదా

హైదరాబాద్: రేపు జరగాల్సిన కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం వాయిదా పడింది. సమావేశం తేదీని త్వరలో వెల్లడిస్తామని కృష్ణాబోర్డు తెలిపింది. తెలుగు రాష్ట్రాల మధ్య తలెత్తిన జలవివాదంతో కేఆర్ఎంబీ భేటీ కీలకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీకి లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతిలేకుండా నిర్మిస్తోందని, శ్రీశైలం, సాగర్, పులిచింతల నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభించడంతో సాగునీరు సముద్రం పాలవుతున్నాయని ఏపీ ప్రభుత్వం కృష్ణాబోర్డుకు ఫిర్యాదు చేసింది. దీంతో

తరువాయి 2లో..

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

### జలయజ్ఞంతో రాష్ట్ర రూపురేఖలను మార్చిన ఘనత వైఎస్ఆర్‌ది
### కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలబడ్డాం
### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అనంతపురం : రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గంలో ఏర్పాటు చేసిన రైతు సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, జలయజ్ఞంతో రాష్ట్ర రూపురేఖలను మార్చిన ఘనత వైఎస్ఆర్‌ది అని సీఎం జగన్ గుర్తుచేశారు. మనది రైతుపక్షపాత ప్రభుత్వమని, రెండేళ్లలో రైతుల కోసం రూ.8,670 కోట్లు ఖర్చు చేశామని సీఎం జగన్ పేర్కొన్నారు.

కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ రైతులకు అండగా

తరువాయి 2లో..

### మహానేత ప్రజల గుండెల్లో
# చిరస్థాయిగా ఉంటారు



తాడేపల్లి: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన పార్టీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ..'' మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారు. తొలి నుంచి వైఎస్ఆర్‌తో అడుగులు వేసిన వాళ్లమే. వైఎస్సార్ జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించుకోవటం ద్వారా వైఎస్ ఆశయాలను పునశ్చరించుకుని పునరంకితం అవుతాం. వైఎస్‌కు పచ్చదనం అంటే చాలా ఇష్టం. అందుకే ఈసారి మొక్కలు నాటడం కూడా చేస్తున్నాం.


షర్మిల వైస్సార్ కూతురు ఆశీర్వచనం తీసుకున్నారు.పార్టీ పేడతానని షర్మిల గతంలోనే చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు లేకుండా ఉండాలనే అక్కడ పార్టీ విస్తరించలేదు. షర్మిల పార్టీ గురించి మేము మాట్లాడాల్సిన అవసరం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటికరణ వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసాం. అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రం గౌరవించాలి.ప్రైవేటికరణ వ్యతిరేకంగా ప్రభుత్వం చేయాల్సింది అంతా చేస్తాం.'' అని తెలిపారు.

తరువాయి 2లో..

### కొత్తగా 2,982
## కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 91,070 పరీక్షలు నిర్వహించగా.. 2,982 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 19,14,213 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 27 మంది బాధితులు ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 12,946కి చేరింది. 24 గంటల వ్యవధిలో 3,461 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 18,69,417కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది.

## కొత్త కేబినెట్ కీలక నిర్ణయాలు



దిల్లీ: కేంద్ర మంత్రివర్గ విస్తరణ అనంతరం మరుసటి రోజు జరిగిన తొలి కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. కరోనా నివారణే లక్ష్యంగా దేశంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. కొవిడ్ అత్యవసర స్పందన నిధి కింద రూ.23,123 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ నిధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ఖర్చు చేయనున్నాయి. రూ.23వేల కోట్లలో రూ.15వేల కోట్లు కేంద్రం ఖర్చు చేయనుండగా.. రూ.8వేల కోట్లు రాష్ట్రాలకు కేటాయించనున్నట్లు

తరువాయి 2లో..






## వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా వైయస్సార్ యంత్ర సేవ పథకం

- రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు
- వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యతా నిర్ధారణకై నిర్వహించే పరీక్షల ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్లు
- డాక్టర్ వైయస్సార్ అగ్రి ల్యాబ్ ను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ వారికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన డాక్టర్ వై ఎస్ ఆర్ రైతు దినోత్సవం జిల్లాస్థాయి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోసం 9 గంటల నిరంతర విద్యుత్తు అందించడంతోపాటు, విద్యుత్ ఛార్జీలను కూడా పెంచలేదన్నారు. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించిన మహానుభావుడని అటువంటి మహానేత జన్మదినాన్ని రైతు దినోత్సవం గా జరుపుకోవడం మన అందరి అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కులమతాలు , రాజకీయాలు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. విద్య, వైద్యం , వ్యవసాయం ఎక్కడ ఉంటుందో అక్కడే అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలు నష్టపోయినప్పుడు రైతులు ఇబ్బంది పడకుండా ఈ క్రాప్ ఇన్సూరెన్స్ ను ప్రవేశ పెట్టిన

తరువాయి 2లో..

# నేటి నుంచి రైతు చైతన్య యాత్రలు

మాకవరపాలెం : మండలంలో ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు వైయస్సార్ రైతు భరోసా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని వ్యవసాయ అధికారి చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఉన్న 15 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఖరీఫ్‌లో రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన మెలుకువలపై అవగాహన కల్పిస్తామన్నారు.

## మాకవరపాలెం ఎస్సైగా రామకృష్ణ

మాకవరపాలెం : మాకవరపాలెం ఎస్సైగా రామకృష్ణను నియమించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై కరక రామును బదిలీ చేసి, నర్సీపట్నం టౌన్ ఎస్సైగా పని చేస్తున్న రామకృష్ణను నియమిస్తూ ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి.

# పార్క్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన



మధురవాడ : జీవీఎంసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని గ్రేటర్ విశాఖ 6 వ కార్పొరేటర్ డాక్టర్ లక్ష్మి ప్రియాంక అన్నారు. గురువారం దివంగత రాజశేఖర్ రెడ్డి 72 వ జయంతి సందర్భంగా ముందుగా పీఎంపాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో గల వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అలాగే సుమారు 100 మంది పేదలకు బట్టలు పళ్ళు పంపించిచేసారు. అనంతరం కొమ్మాది జెసిసి లే అవుట్ లో 10 లక్షలతో పార్క్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థానపాన చేసారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ వైస్సార్ ఆశయాలతో ప్రజాసేవ కోసం రాజకీయరంగంలోకి రావడం ఎంతో ఆనందంగ ఉందని ఈ రోజు వార్డ్ అభివృద్ధి లో భాగంగా పార్క్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మరో రొండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. అలాగే 2 కోట్ల రూపాయలతో పీఎంపాలెంలో డ్రైన్ నిర్మాణానికి కౌన్సిల్లో ఆమోదం పొందామని అలాగే 6 .7 కోట్ల తో కొమ్మాది చెరువు అభివృద్ధి తదితర పనులకు కౌన్సిల్లో చర్చించనున్నామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో వార్డ్ అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, గాదె రోసి రెడ్డి, పిల్ల రమణ, పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ, మంచు లోహిత్, సంజీవ్ కాలొనీ వాసులు తదితరులు పాల్గున్నారు.



# టిసిఎస్‌తో కలిసి గీతం బిఎస్సీ కోర్సు

**- ఐటి రంగం అవసరాలతో సిలబస్ రూపకల్పన**

సాగర్‌నగర్ : ఐటి రంగం అవసరాలకు తగిన విధంగా ప్రముఖ ఐటి దిగ్గజ కంపెనీ టాటా కన్సల్టెన్సి సర్వీసెస్ (టిసిఎస్) తో కలిసి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మూడేళ్ళ బిఎస్సీ డిగ్రీ కోర్సును 2021 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తోందని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు గురువారం తెలిపారు. బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ కాగ్నిటివ్ సిస్టమ్స్ పేరుతో ప్రారంభిస్తున్న ఈ కోర్సులో డేటాస్ట్రక్చర్స్, ఆపరేటింగ్ సిస్టమ్స్, కంప్యూటర్ నెట్‌వర్క్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కాగ్నిషన్ అండ్ న్యూరల్ లెర్నింగ్, ప్రోసెస్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, టెస్టింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, సి-ప్రోగ్రామింగ్, జావా, పైథాన్, మ్యాట్‌ల్యాబ్, ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలను భోదించనున్నట్లు వెల్లడించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టిసిఎస్ సంయుక్తంగా రూపొందించిన ఈ కోర్సు ఐటి రంగంలోకి అడుగు పెట్టాలనుకునే వారికి అత్యంత ప్రయోజనరమని ఆయన పేర్కొన్నారు. కోర్సు అభ్యసించే వారికి టిసిఎస్‌తో కలిసి కాలానుగుణంగా సదస్సులు, సమావేశాల ద్వారా సమకాలీన ఐటి అంశాలపై అవగాహన కలిగిస్తామన్నారు. ఇంటర్‌మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇతర వివరాలకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## 50వ వార్డులో ఘనంగా వైయస్.రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 50 వ వార్డు మాధవధార వైసీపీ వార్డు కార్యలయంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ .రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు జయంతి సందర్భంగా వార్డు కార్పోరేటర్ వావిల పల్లి ప్రసాద్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పులమాలలు వేసీ నివాళ్లు ఆర్పించారు. ఈ సందర్భంగా వావిల పల్లి ప్రసాద్ మాట్లాడుతూ మరపురాని మహా నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి సుబిక్ష పాలన స్వర్ణ యుగాన్ని తలపించినదని ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లులు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు అనేక సంక్షమ పదకాలు ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్ర లో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అదే స్పూర్తితో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షురాలు పప్పల సునీత , పైడి కృష్ణా రావు మాస్టర్, శివాజీ, జగదీష్ , మోహన్, సబ్బవరపు శ్రీను శివరాం, నారాయణ మూర్తి, భగాది రమణ, ఎం లక్ష్మీ, సోనీ, మాలతీ, అప్పన్న, సరస , త్రినాధ్ , లోవరాజు, రాజేశ్వరి , మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే 'డస్ట్ బిన్ ఫ్రీ సిటీ' సాధ్యం

**- జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం : మహా విశాఖనగరం మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ముఖ్య భూమికని జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన అన్నారు. గురువారం ఆమె 4వ జోన్ 30వ వార్డు పరిధిలోని కొత్త జాలారి పేట, రెల్లివీధి మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాన్ని "డస్ట్ బిన్ ఫ్రీ సిటీ" గా తీర్చిదిద్దేందుకు ప్రజల సహాయ సహకారాలు అవసరమన్నారు. రోడ్డు అడ్డంగా ఉన్న ఇంటి నిర్మాణ సామగ్రిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. వార్డులలో సరిపడే పారిశుధ్య సిబ్బంది ఉన్నారని, పిన్ పాయింట్ వారిగా కార్మికులను సర్దుబాటు చేసి, ఎవరికి నిర్దేశించిన పనిని వారిచే చేయించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త అధికంగా ఉందని, చెత్త వేసే వారిపై నిఘా ఉంచి వారి నుండి అపరాధ రుసుము వసూలు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లును ఆదేశించారు. ప్రతి రోజూ చెత్త తరలించే వాహనాలు డిప్లోయ్మెంట్ ప్రకారం వస్తున్నాయా అని శానిటరీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజు ఇంటింటికి వచ్చి తడి-పొడి చెత్త సేకరణ చేస్తున్నదీ లేనిదీ స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజుల్లో డస్ట్ బిన్లను, లిట్టర్ బిన్లను తొలగిస్తామని ప్రతి ఇంటికి మూడు రంగుల చెత్త డబ్బాలు ఇవ్వడం జరుగుతుందని, వాటితో తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తగా విభజించి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు సూచించారు. ప్రతి దుకాణం ముందు మూడు రంగుల చెత్త డబ్బాలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వీధి లైట్లు వెలగడం లేదని స్థానిక ప్రజలు తెలుపగా సాయంత్రం లోగా వీధి లైట్లు వెలిగించాలని సహాయక ఇంజినీరు(ఎలక్ట్రికల్)ను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, నాలుగవ జోనల్ కమిషనర్ బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, పి.శ్రీనివాస రావు, గణేష్ కుమార్, వెటర్నరి డాక్టరు కిషోర్, సహాయక ఇంజినీరు విల్సన్, ఎస్.ఎస్. శ్రీనివాస రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నాజీ, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాల్యం కేంద్రాల పటిష్టతకు ప్రణాళికలు

**- బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.దొరబాబు**

విశాఖపట్నం : బాల్యం ప్రాజెక్టు ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్న సంగం దొరబాబు గురువారం సి.బి.ఎం.దొండపర్తి బాల్యం కేంద్రాన్ని సందర్శించారు. ఇటీవల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయిని దమయంతిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు విధిగా ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాలని, ఆయా బాల్యం కేంద్రం పరిధిలోగల మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లల వివరాలను సేకరించి వారి పేర్లను నమోదు చేసి బాల్యం కేంద్రాలలో చేర్పించాలని, ఉపాధ్యాయులు అందరూ విధినిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని ఆదేశించారు. బాల్యం కేంద్రాల పటిష్టతకు గాను ప్రణాళిక రూపకల్పనకు ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.



మొదటి పేజీ తరువాయి

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది



నిలబడ్డామని సీఎం జగన్ తెలిపారు.

**రైతుభరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు**

పెట్టుబడిసాయం కింద రైతన్నలకు ఏటా రూ.13,500 ఇస్తున్నామని, రెండేళ్లలో రైతు భరోసా కింద రూ.17,029 కోట్లు ఇచ్చామని సీఎం జగన్ తెలిపారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని, ప్రతి పంటకు ఈ-క్రాపింగ్ చేయిస్తున్నామని ఆయన చెప్పారు. ఏ పంట వేశారు? ఎన్ని ఎకరాల్లో వేశారనే వివరాలు ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ జరుగుతుందని సీఎం పేర్కొన్నారు.

**పంట నష్టపోతే క్రాప్ ఇన్సూరెన్స్ అందజేస్తున్నాం**

పంటకు గిట్టుబాటు ధర రాకపోతే ఆర్‌బీకేలో అమ్ముకోవచ్చని, రైతులకు అడుగడుగునా ఆర్‌బీకేలు అండగా ఉంటాయని సీఎం జగన్ తెలిపారు. పంట నష్టపోతే క్రాప్ ఇన్సూరెన్స్ కూడా అందజేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఏ సీజన్‌లోని ఇన్‌పుట్ సబ్సిడీని ఆ సీజన్‌లోనే ఇస్తున్నామని, ఆర్‌బీకేల ద్వారా తక్కువ అద్దెకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా అన్ని సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.

కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణ కలిస్తేనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అని, ఏ ప్రాంతానికి నీటి వాటా ఎంతో అందరికీ తెలుసని సీఎం జగన్ అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ, కేంద్రం కలిసి 2015 జూన్‌లో నీటి కేటాయింపులు జరిగాయని సీఎం జగన్ గుర్తుచేశారు. 881 అడుగుల నీటిమట్టం ఉంటేనే కానీ పోతిరెడ్డిపాడుకు నీళ్లు రావు, గత 20 ఏళ్లలో శ్రీశైలంలో 881 అడుగులకుపైగా నీళ్లు 20 నుంచి 25 రోజులకు మించి లేవన్నారు.

దీనికంటే ముందు రాయదుర్గం మార్కెట్ యార్డ్‌లో అగ్రి ల్యాబ్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థి పాఠశాలలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఉడేగోళం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని సీఎం ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రంలో స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం మొక్కను నాటారు. రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన అనంతరం సీఎం జగన్.. కాసేపు రైతులతో ముచ్చటించారు.

## వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించిన సీఎం జగన్ దంపతులు

సీఎం జగన్ ఇక్కడి గెస్ట్‌హౌస్‌లో బస చేయనున్నారు. అంతకుముందు వైఎస్సార్ కడప జిల్లా పర్యటనలో భాగంగా పులివెందులలోని మోడల్ టౌన్, వాటర్ గ్రిడ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్రికెట్ స్టేడియం పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. పులివెందులను రూ.630 కోట్లతో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతున్నామని, రోడ్లు, తాగునీరు, డ్రైనేజ్ కోసం రూ.154 కోట్లు కేటాయించామని తెలిపారు. పులివెందుల రోడ్డును ఫోర్‌లైన్ రోడ్డుగా మారుస్తున్నామని, రూ.30 కోట్లతో స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా వైయస్సార్ యంత్ర సేవ పథకం



ఏకైక ప్రభుత్వందేనని అన్నారు.

జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రైతు పక్షపాతి గా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని,. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ పంటల సాగు ఉంటుంది కాబట్టి రైతు భరోసా పథకం కింద జిల్లాలో సుమారు 3 లక్షల 86 వేల మంది రైతులకు రూ 220 కోట్ల తో లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. పంట రుణాలను సున్నా వడ్డీకే అందించడం జరుగుతుందన్నారు. మొత్తం 627 రైతు భరోసా కేంద్రాలు ద్వారా వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో సేవలు అందించడం జరుగుతుందన్నారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అందిస్తున్నారన్నారు. రైతు దినోత్సవ జిల్లాస్థాయి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి గారి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. 60 రైతు భరోసా కేంద్రాలు కు సంబంధించి 13 కోట్ల 8 లక్షలు మంజూరు చేశారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వేణు గోపాలరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 2 సంవత్సరాలుగా వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి అధికారులందరూ కృషి చేస్తున్నా రాన్నరు. రైతు భరోసా నగదు నేరుగా వారి అకౌంట్ కే వేయడం జరుగుతున్నదన్నారు. అన్ని గ్రామాలలో ఆర్ బీ కే లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని,88 పూర్తయ్యా అన్నారు. అనంతరం మంత్రి ,జిల్లా కలెక్టర్, అధికారులు మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి, యంత్రాలను పరిశీలించారు. వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ మరియు రైతు భరోసా కేంద్రం భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ డి ఓ అనిత, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, మున్సిపల్ చైర్ పర్సన్ జీ ఆదిలక్ష్మి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు హాజరయ్యారు.

## కొత్త కేబినెట్ కీలక నిర్ణయాలు

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మన్‌సుఖ్ మాండవీయ వెల్లడించారు. ఈ ప్యాకేజీ జులై 2021 నుంచి మార్చి 2022 వరకు అమలు చేయనున్నట్టు తెలిపారు. అలాగే, 736 జిల్లాల్లో పిల్లల చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కొత్తగా మరో 20వేల ఐసీయూ పడకలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. టెలీ మెడిసిన్ ద్వారా వైద్యానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల మౌలిక వసతుల నిధికిలక్ష కోట్లు ఏపీఎంసీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ తెలిపారు. మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేయనున్నట్టు చెప్పారు. రైతుల మౌలిక సదుపాయాల నిధి కింద రూ.లక్ష కోట్లు ఖర్చు చేసేందుకు కేబినెట్ అంగీకరించిందన్నారు. ఈ నిధిని ఏపీఎంసీలు వాడుకోవచ్చన్నారు. సాగు చట్టాల అమలుతో ఏపీఎంసీలకు మరిన్ని నిధులు వస్తాయన్నారు. కొబ్బరి సాగుకు కొబ్బరి బోర్డు చట్టంలో సవరణ చేస్తామని చెప్పారు. సాగుపై అవగాహన ఉన్న వ్యక్తే కొబ్బరి బోర్డు అధ్యక్షుడిగా ఉంటారన్నారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఆందోళనలు విరమించాలని కోరారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయబోమని మరోసారి స్పష్టంచేసిన ఆయన.. చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. రైతులు ప్రభుత్వంతో చర్చలకు రావాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

# కృష్ణాబోర్డు సమావేశం వాయిదా

జలవివాదంపై చర్చించేందుకు ఈనెల 9న కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. కృష్ణా బోర్డు భేటీ వాయిదా వేయాలని, 20 తర్వాత నిర్వహించాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేఆర్ఎంబీకి లేఖ రాసింది. ఈనేపథ్యంలో రేపు జరగాల్సిన కృష్ణా బోర్డు సమావేశం వాయిదా పడింది.

# పరవాడ గ్రామంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



పరవాడ : పరవాడ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి మన ప్రియతమ నేత వై.ఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద గల వై.ఎస్.ఆర్ విగ్రహానికి పుష్పఅలంకరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాజరై ఘన నివాళులు అర్పించారు..ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సీఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటిసి అభ్యర్థి పి.ఎస్ రాజు , జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు ,మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు,గెడ్డం ఉమ, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్మి సీతారామయ్య, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, భారణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, దాలయి నదియా, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, కన్నూరు సర్పంచ్ గొల్లివిల్లి శ్రీను, లంకెల పాలెం పిఎసియస్ చైర్మన్ బురద రాజు , ఎంపీటీసీ అభ్యర్థులు - బంధం నగేష్, బూస అప్పలరాజు, ఆర్జిల్లి రవి,బండారు కృష్ణ బాబు ,పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు, పైల సత్యనారాయణ (బొబ్బిలి), బొద్దపు చిన్నారవు, పరవాడ 8 వ వార్డు మెంబెర్ పైల అప్పలనాయుడు,14 వ వార్డు మెంబెర్ సిరిపురపు రాజేష్, వై.సి.పి నాయకులు సిరిపురపు అయ్యబాబు, గండి ఈశ్వరరావు, రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### జీవియంసి 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో

## దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి వేడుకలు



విశాఖపట్నం : దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి వేడుకలు జీవీఎంసీ 35వ వార్డు లో కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిదులు గా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్,యువనేత ద్రోణం రాజు శ్రీవాత్సవ లు హాజరై వై ఎస్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా విల్లూరి స్థాపించిన వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వై ఎస్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ రైతుల గుండెల్లో సుస్థిర స్తానం సంపాదించుకున్న నేత వైస్సార్ అని కొని యాడారు. శ్రీవాత్సవ మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన 108,ఫీజు రీఎం బెర్స్మెంట్ వంటి పథకాలతో ఎంతోమంది హృదయాలను గెలుచ కున్నా రన్నారు. విల్లూరి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు మారుపేరు రాజశేఖరరెడ్డి అన్నారు.

తండ్రిని మించిన తన యునిగా జగన్ పాలన సాగిస్తున్నాడని కొని యాడారు. అనంతరం దాదాపు 100 మంది దివ్యాగులకు బియ్యం కూరగాయలు నిత్యా వసర సరుకులు మరియు పండ్లు పంపిణీ చేశారు.

అనంతరం ముఖ్య అతిధులు వార్డు లో చెట్లు నాటారు.

### జీవీఎంసీ భీమిలి జోన్ 1వ వార్డు లో

## డాక్టర్ వైయస్.రాజశేఖర రెడ్డి 72వ జయంతి



భీమునిపట్నం: దివంగత మహానేత డాక్టర్ వై యస్ రాజశేఖర రెడ్డి 72వ జయంతి సంద ర్భంగా భీమిలి జోన్ జీవీఎంసీ 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు ఆధ్వర్యంలో వివిధ వార్డులో మహా నేత విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్టింగ్ నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అక్కరమాని. పద్మావతి రాము నాయుడు మాట్లాడుతూ పేదల పాలిట దేవుడిలా ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచి పోయే స్థానం సంపాదించుకున్న వైస్.రాజశేఖర రెడ్డి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచి పోయా రని అలాగే తండ్రి ఆశయాలను వార సత్వంగా పొందిన వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్ర ప్రజలకు రాజన్న పుత్రుడిలా పేద బడుగు బాలహీన వర్గాలకు అండగా నిలబడి తండ్రి కంటే ఒక 2 అడుగులు ముందుకు వేసి పరిపాలనా సాగిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గపల్లి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, ఉప్పాడనాగేశ్వరరావు, జీవీ రమణ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి విజయ్, పట్టణ మహిళ అధ్యక్షులు జీరు సుజాత, వై సి పి సీనియర్ నాయకులు అక్కరమాని చినబాబు, వెంపాడ వెంకట రమణ రెడ్డి, గంద్రేటి ఈశ్వర రావు, కొప్పల కృష, రెయ్యి రామకృష్ణ, తమ్మిన అశోక్, కుమిలి సూర్యనారాయణ,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రొత్త ఎల్ఎల్ఆర్ మరియు డ్రైవింగ్ పరీక్షలకు ధరఖాస్తు చేసుకోండి

విశాఖపట్నం : కొత్తగా ఎల్.ఎల్.ఆర్ మరియు డ్రైవింగు పరీక్షలకు ధరఖాస్తు చేసుకొండి. కోవిడ్సెకెండ్ వేవ్ వలన ప్రభుత్వం లాక్ డౌన్ విధించగా ఎల్. ఎల్. ఆర్ మరియు డ్రైవింగ్ పరీక్షలు ఆగిపోయినవి. ప్రభుత్వం యొక్క ఉత్తర్వుల ప్రకారం మేము జూలై 1నుండి ఎల్. ఎల్. ఆర్ మరియు డ్రైవింగ్ పరీక్షలను మరలా ప్రారంభిచడం జరిగింది. కోవిడ్ కారణంగా ఎల్ఎల్ఆర్/ డిఎల్ పరీక్షలకు మే మరియు జూన్నెలలో బుక్ చేసుకున్న మరియు హాజరు కాలేకపోయిన వారుపరీక్షలను రీ షెడ్యూల్ చేసు కోవడానికి జూలై 15 వరకు ప్రత్యేకంగా హాజరవుడానికి అను మతిం చాము. ఆ తరువాత కూడా హాజరుకావచ్చును మరియుకొత్తగా ఎల్.ఎల్.ఆర్ మరియు డ్రైవింగు పరీక్షల కోసం ధరఖాస్తు చేసుకొనే వాళ్ళుకు మా వెబ్ సైటు www.aprtacitizen. epragathi.org లో స్లాట్లను బుక్ చేసుకొనేందుకు వెసులు బాటు కలిపించాము కనుక అందరూ ఇది గమనించి మీ యొక్క స్లాట్లను బుక్ చేసుకోవలసినదిగా ఉప రవాణా కమిషనర్ తెలియ జేయడమైనది.

## ఘనంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి



భీమునిపట్నం : జీరుపేట పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి ఆఫీసులో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వై.ఎస్.ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం చిన్న పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీరు భరత్రెడ్డి, చిల్ల శ్రీను, చిల్ల త్రినాధ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని వృద్ధుల ఆశ్రమంలో


## దివంగత నేత డా.రాజశేఖర్రెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : డాక్టర్ స్వర్గీయ శ్రీ యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి 72వ జయంతి సందర్భంగా ప్రియదర్శిని వృద్దుల ఆశ్రమంలో వృద్దులకు మరియు వికలాంగులకు పలు రకాల పండ్లు పంచి పెట్టి వారి సమక్షంలో కేక్ కటింగ్ జరిగింది. ఈ వేడుకలో (27వవార్డు) మాజీ ప్రెసిడెంట్ చిరంజీవి, లంక శ్రీనివాస్, చుక్కా యాదగిరి రెడ్డి, పులి గోవింద్ రెడ్డి, తోణంగి శ్రీనివాస్ రెడ్డి, గుత్తుల త్రిమూర్తులు, జీవి, పిండింట్ల రవి, అల్లూరి శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి అప్పల రెడ్డి, అమ్మ రవి, ఇంకా అనేక మంది కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - గజమాలతో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘన నివాళి



గాజువాక: దివంగత నేత, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గాజువాక నియోజకవర్గంలో పలువార్డుల లో వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక వైసీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువ లేని ప్రజలు ప్రతి ఇంటిలో రాజశేఖర్ రెడ్డి ఫోటోలు పెట్టుకునే విధంగా ప్రజలు ఉన్నారు అంటే ప్రజలు ఆయనకు ఇచ్చిన గుర్తింపుని తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి దీవెనలతో ఆయన అడుగు జాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారని, ఆయన పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్య క్రమంలో వార్డ్ వైకాపా కార్పొరేటర్లు,వార్డ్ అధ్యక్షులు, వార్డ్ ఇంచార్జ్ లు తిప్పల వంశీ రెడ్డి, 64 వార్డు ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరావు, పరదేసి, మహేశ్వర రెడ్డి, జీ వీ రమణ, గొందేశీ శ్రీనివాస రెడ్డి, మధు, గొందేసి నాగిరెడ్డి, పితాని అన్నవరం, శారిపిల్లి అప్పారావు, హరి, పల్లేటి పెంటయ్య, నూక రాజు, సలీం, మంగ రాజు, ప్రవీణ్, ధర్మాల అచ్చుత్ రెడ్డి, వెంకట రెడ్డి, భూలోక, వెంకటేష్, మద్ది ప్రసాద్, గొందేసీ అప్పల రెడ్డి, కాకి పండు, చిన్న, మాధవ రావు, గోడ్డు శ్రీను, పితాని అప్పన్న, పిట్ట రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి బక్కన్నపాలెం పీడర్ మరియు ఏపిఎచ్బి కాలొనీ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అశోక్ నగర్, ఆర్ఎచ్ కాలొనీ, ముస్లిం కాలొనీ, రామాలయం ఏరియా, లక్ష్మి వాణి పాలెం, ఎఫ్ సి ఐ లే అవుట్, బేతని చర్చ్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అప్పన్నకు కేజీ చందనం సమర్పించిన ఇద్దరు భక్తులు



సింహాచలం:విశాఖపట్నం రవీంద్రనగర్ కు చెందిన బాబురావు సత్యవతి దంప తులు మరియు బోయపాలెం వాస్తవ్యులు ఈశ్వరరావు లక్ష్మి దంపతులు మరో అరకేజీ చొప్పున చందనం సమర్పిం చారు.


ఈ మేరకు రూ.10,116 (పదివేల నూట పదహారు) చొప్పున 20. 232రూ లు ఏఈఓ రాఘవకుమార్ కు అందించారు. రెండు కుటుం బాల తరపునా బాబూరావు చందనం ముక్కలను ప్రసా దంగా స్వీకరించారు. వారికి స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు ఆలయ అధికారులు.

## వైభవంగా సింహాద్రి నాధుని స్వర్ణ పుష్పార్చన

## నిత్యకళ్యాణం సేవలు



సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో నిత్యసేవలు అయనటువంటి స్వామి కళ్యాణోత్సవం స్వర్ణపుష్పార్చన సేవలు వైదికులు వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేసి స్వర్ణ సంపెంగలతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి సేవలో పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ బంగారమ్మ తల్లి అమ్మవారి పండగ మహొత్సవం



సబ్బవరం : మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీలొని గొర్లివానిపాలెం గ్రామము ఇలవేల్పు తల్లి ,భక్తులు అడిగిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి ,శ్రీ బంగారమ్మ తల్లి పండగ అనుపు మహొత్సవం గురువారం వైభవంగా జరిగింది.అలాగే జోడిగుళ్ళు దగ్గర ఉన్న శ్రీ బంగారమ్మ,కుంచాలమ్మ మంచాలమ్మ అమ్మ వారి పండుగ గురువారం వైభవంగా జరిగింది. గురువారం ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమ పూజలు,కోవిడ్ నిబంధనలు పాటిస్తూ నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించు కున్నారు. గుడి ఆవరణలో భక్తుల ఆధ్వర్యంలో ఉచితంగా ప్రసాదాలు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు భక్తులు సామాజిక దూరం పాటించి మాస్కులు ధరించి పసుపు కుంకుమ చీరలు తమ తమ మొక్కులు చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి గ్రామాలలో పురవీధుల్లో ఘటాలు ఉత్సవంతో, డప్పు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా అనుపు మహొత్సవం జరిగింది. కరోనా నేపథ్యంలో ఈ సంవత్సరం నిర్వహించలేదు అని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి దేముడు బాబు,కోటాను వెంకటరమణ బాదిరెడ్డి లక్షణ ,గొర్లి విష్ణువు ,గొర్లి గోవిందు, ఆలయ కమిటీ నిర్వాహకులు , గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్టు



కొయ్యూరు : కొయ్యూరు గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర తెలిపారు. వీరిలో వంజలి ఆంజ నేయులు, మాకాడ పాపారావు, దొండ పందిరి పోతురాజు, జనుమూరి వీరగంగా ధర్, సుబో యిన గణలను పట్టుకొని వీరి వద్ద 2050 నగదుతో పాటు 52 పేకముక్కలను స్వాదీనం చేసుకున్నామన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పరివర్తన... నాటకం...

రంగస్థలం ప్రాముఖ్యాన్ని చెబుతూ 1962 లో ప్యారిస్‌లో మొజీన్ కోకటియ్ ఒక వ్యాసం రాశారు. అది విస్తృత చర్చకు దారితీసింది. అప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా కళా రంగాల్లో నిష్ణాతులు ఒకరు మార్చి 27 నాడు నాటకరంగ పోకడలు, విశిష్టతలను సోదాహరణగా వివరిస్తూ పత్ర సమర్పణ చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సందర్భంగా వివిధ దేశాల రంగస్థల కళాకారులంతా వారి వారి రంగస్థల వేదికలపై ఘనంగా ప్రదర్శనలు, చర్చలు జరుపుతారు. ఏ కళారూపమైనా ఆలోచనతో మొదలై సృజనాత్మకతతో ముగియాలి. అప్పుడే ఆ కళ దేశ భాషలు సంస్కృతి సంప్రదాయాలకు అతీతంగా నిలుస్తుంది. అంతర్జాతీయ సమస్యలను ప్రపంచ దేశాలకు ఏకీకృతంగా చూపించగలుగుతుంది.

మూస పద్ధతిలో ప్రదర్శిస్తున్న నాటకాల పోకడలకు కొత్త బీజం వేస్తూ రచయితలు సామాజిక సమస్యలను ఇతివృత్తంగా తీసుకోవాలి. సామాజిక సమస్యలను, మహిళల స్థితిగతులను ఎత్తిచూపి మార్పుకోసం దారులు వేయాలి. మానవ హక్కులను ఎత్తిపట్టాలి. సహజత్వంతో కూడిన సందేశాలతో, సార్వజనీనకంగా ఉన్న రచనలతో సమగ్రంగా చూపించే ప్రయత్నాలు చేయాలి.

నాటకరంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ప్రధానాంశం. నేటి ఆధునిక సౌకర్యాలు, టెక్నాలజీ సాయంతో నాటకాలను ప్రదర్శించడానికి ప్రయోక్తలు టెక్నీషియన్స్ ఎన్నో అధ్యయనాలు చేస్తున్నారు. సంగీతంలోనూ లైటింగ్‌లోనూ పాత్రల ఫ్రీజింగ్ లాంటివి సాంకేతికంగా చొప్పించి వాస్తవికంగా చూపించడానికి కృషి చేస్తున్నారు.

మన రాష్ట్రంలోనూ నాటక రంగంలోని అంశాలను కళారూపంగా దృశ్యరూపంగా చూపించటానికి ప్రయత్ని స్తున్నారు. సమస్యలను నాటకంలో సృజనాత్మకతతో ముగించగలిగినప్పుడు కళ దేశ భాషలకు సంస్కృతి సంప్రదాయాలకు అతీతంగా నిలుస్తుంది.

నాటక దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న రంగస్థల నిష్ణాతులు తమ అనుభవాలను, కొత్త ప్రయోగాలను, సిద్ధాంత వ్యాసాలను నాటక ప్రియులకు అందిస్తున్నారు. గతేడాది పాకిస్థాన్‌లోని ప్రముఖ నాటక రచయిత షాహిద్ నదీమ్ విలువైన సందేశాన్ని అందించారు.

సమకాలీన జీవన వైఫల్యాలతో పాటు మనుషుల బతుకు వ్యథలను చూపించగలిగే నాటకమే ప్రజాదరణ పొందుతుంది. అవే సామాజిక ప్రయోజనాన్ని సాధించగలుగుతాయని నాటక రచయిత పీవీ రమణ అంటారు. దీనికితోడు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలను ఏటా నిర్వహిస్తూ కళాభిమానులను నాటక అభిమానులను ఇతోధికంగా ప్రోత్సహించటం హర్షణీయం.

నాటకం మరింత పరిఢవిల్లడానికి విశ్వవిద్యాలయాలు కృషిచేయాలి. నాటకం దశ- దిశ గురించి చర్చలు, ప్రదర్శనలు నిర్వహించాలి. సమాజ గమనానికి వెలుగుదారులు వేసే నాటకరంగ అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్ద పీట వేయాలి. నాటకరంగంలో కృషిచేస్తున్న వారిని తగు విధంగా ప్రోత్సహించాలి.

# జివిఎంసి సిబ్బందికి మాస్కులు, మిఠాయిలు పంచిన నగర మేయర్



విశాఖపట్నం : స్వర్గీయ డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి, 72వ జయంతి సందర్భంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జివిఎంసి ప్రధాన కార్యాలయం సిబ్బందికి మాస్కులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఎంతో అభివృద్ధి చేశారని, అందులో భాగంగా మన విశాఖను ప్రత్యేకంగా అభివృద్ధి పరచడంలో ఆయన కృషి ఎంతో ఉందని, హనుమంతువాక జంక్షన్ నుండి అడవివరం వరకు విశాఖ నుండి పెందుర్తి జంక్షన్ వరకు బిఆర్టిఎస్ రోడ్డును అభివృద్ధి పరిచిన ఘనత ఆయన దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు భోజనం అందించిన నగర మేయర్



విశాఖపట్నం : మహా నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్. రాజశేఖర్ రెడ్డి 72వ జయంతిని పురస్కరించుకొని, 13వ వార్డులో జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరాశ్రయులకు, పేద ప్రజలకు అక్షయ పాత్ర ఫౌండేషన్ సహకారంతో వెయ్యి మందికి ఆహార పొట్లాలు అందించారు.

నగరంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదని ఉద్దేశ్యంతో ఎక్కడ నిరుపేదలు, నిరాశ్రయులు ఉన్నారో, వారి వద్దకే వెళ్లి భోజనం ప్యాకెట్లను నగర మేయర్ అందించి వారి ఆకలిని తీర్చారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 72వ జయంతిని పురస్కరించుకొని నిరుపేదలకు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందనితెలిపారు. నగరంలో పేద ప్రజలను ఆకలి తీర్చడంలో ఉన్న ఆనందం చెప్పరా నిదని మేయర్ తెలిపారు.

# నకిలీ డాక్యుమెంట్లతో ఆస్తి కాజేశారు

విశాఖ క్రైమ్ : కెవైసీలను నకిలీవి తయారుచేయ్యించి తన భర్త - పెన్షన్ సొమ్ముతో పాటు ఆస్తిని కూడా స్వాధీనం చేసుకున్నారని నాగాల మణి ఆరోపించారు. ప్రసాద్ గార్డెన్స్ లో వారి ఇంటివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కుటుంబంతో పాల్గొన్నారు. ముందుగా వారు ఇంటివద్ద కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన భర్త అప్పారావు నేవల్ డాక్ యార్డులో పనిచేస్తూ ఉండేవారని ఆయనకు మరో మహిళతో సంబంధం ఉండటంతో ఇంట్లో తరుచూ గొడవలు జరిగేవని దీంతో తమ పిల్లలతో కలిసి ఆమె సింధిలో కన్నా వారి ఇంటికి వెళ్ళి పోయానని తెలిపారు. దీంతో ఇదే అదునుగా సంబంధం ఉన్న మహిళతన ఇంట్లోనే మకాం వేసారని ఆమె వచ్చిన కొద్ది రోజుల్లోనే తన భర్తకూడా మృతి చెందారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త మరణ వార్తకూడా చెప్పాకుండా శశ్మానవాటికకు తరలించాక తెలియజేసారని పేర్కొన్నారు. తరువాత మరణవార్తను నేవల్ డాక్ యార్డు అధికారులకు కూడా తెలియపరిచామని ఆయకు రావలసిన సోమ్ము ముందు ఆపారని తరువాత భార్య అని చెప్పుకొని లక్ష్మి వెళ్ళి అడగటంతో వారు మణి అని ఉందని చెప్పడంతో ఆధార్ కార్డులతో మరెన్ని డాక్యుమెంట్ లను లక్ష్మి పేరు బదులుగా మణి అని తయారు చేయ్యించి ఆ సోమ్మును కాజేసారని తెలియజేసారు. తన కుమారుడు రాజేష్ ఒక దళిత మహిళను పెళ్ళిచేసుకున్నాడని దీంతో కుటుంబంలో వాళ్ళు తమను ఈ ఇంటికి రానివ్వాడంలేదని లక్ష్మి ఆఇంటికి చేరుకొని పెత్తనం చేస్తూ ఇంటి అద్దెలు కూడా లక్ష్మి తీసుకుంటుందని ఆవేదన వ్యక్తంచేసారు. తన భర్త మృతి చెంది ఏడాది అయ్యిందని తన జీవనం సాగడం కష్టంగా ఉందని అద్దెలు అయినా తనకు ఇవ్వాలని కోరినా పట్టించుకోవడం లేదని తెలియజేశారు. ఈ రోజు ఇక్కడకు వస్తున్నామని తెలసుకొని ఇంటికి తాళ్ళాలు వేసి ఎక్కడకో వెళ్ళిపోయారని న్యాయంగా ఉంటే ఎందుకు వెళ్ళిపోయారని ప్రశ్నించారు. తనకు ప్రభుత్వమే న్యాయం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమారుడు రాజేష్, కోడలు రమ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి వేడుకలు




భీమునిపట్నం : మహానేత రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జి.వి.ఎం.సి భీమిలి జో న్ 3వ వార్డు వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న వై.ఎస్.ఆర్ విగ్రహానికి , చిన్న బజార్ జంక్షన్ లో ఉన్నటువంటి వై.ఎస్.ఆర్ విగ్రహానికి,అలాగే తోట వీధిలో వై.యస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గవర్నమెంట్ హాస్పటల్ లో ఉన్నటువంటి రోగులకు పండ్లు ,రొట్టెలు డాక్టర్ సిద్ధార్థ సమక్షంలో పంపిణీ చేసారు.అలాగే వైయస్సార్ జయంతిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వైయస్సార్ రైతు దినోత్సవం గా జరుపుకుంటున్న శుభ సందర్భంగా మంత్రి అవంతి క్యాంప్ కార్యాలయం లో వైయస్సార్ జెండా ఆవిష్కరణ చేసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి తదనంతరం వైయస్సార్ పార్టీలోఉన్నటువంటి కొంతమంది కార్యకర్తలకు మరియు పేద దివ్యాంగులకు అక్షయ పాత్ర అందించినటువంటి నిత్యావసర సరుకుల ప్యాకేజీతో పాటు స్వీట్స్ బాక్స్ లు అందజేశారు.భీమిలి మూడో వార్డు వై.సీ.పీ. సీనియర్ నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్.రాజశేఖర్ రెడ్డి అని ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ప్రజలు ప్రతి ఇంటిలో రాజశేఖర్ రెడ్డి ఫోటో పెట్టుకునే విధంగా ప్రజలు స్థానం కలిపించారని ఆయన అడుగు జాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారని,ఆయన పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నర్సింగరావు ,బీసీ సెల్ అధ్యక్షులు కొండబాబు,పి .ఎం ఎం. ఎస్.వై. జిల్లా సభ్యులు కదిరి ఎల్లాజీ,వాసుపల్లి ఎల్లాజీరావు (రంగ),కోండ్రు రామసూరప్పడు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి ,వాసుపల్లి జానకిరామ్ , గుండాసు మధు నాయుడు, ఎర్నింటి అచ్చిబాబు, చెల్లూరి గౌరి నాయుడు, గొల్లపల్లి సన్యాసిరావు, ఆర్.ప్రభాకర్ నాయుడు, అల్లిపిల్లిఅర్రమ్మ ,పాసి స్వర్ణలత, ఏ .సూరి ప్రకాష్ , ముస్లిం సోదరులు బషీరు, అస్లాం, జమాల్, బాడిత బోయిన.రాములప్పడు,గేదెల సత్యనారాయణ, ప్రగడ చంటి, , లాయర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జీవీఎంసీ 2వ వార్డ్ ఇంచార్జ్ శ్రీమతి సిల్ల సరళ రాణి కరుణాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చిల్లపేట లో గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి ,వేణుగోపాల్ ,వైస్సార్ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# జగనన్న రాజ్యంలో రాజన్న పాలన

## ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు



అచ్యుతాపురం : ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో , జగనన్న రాజ్యంలో రాజన్న పాలన సాగుతుందని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు రాజు) అన్నారు . గురువారం దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని రైతు దినోత్సవం సంధర్భంగా చీమలాపల్లిలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా వై ఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలు నుండి వ్యవసాయానికి కావలసిన అన్నింటిని ఒకే చోట అందించేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ), తహశీల్దార్ రాంబాయి, వైసిపి నాయకులు మారిశెట్టి సూర్యనారాయణ కోనా బుజ్జి, సర్పంచ్ సియాద్రి బుజ్జి, నర్మాల కుమార్ , దేశంశెట్టి శంకరరావు, కొరుపోలు చిన్నారావు, కూండ్రపు విమలకుమారి వెంకునాయుడు, డి ఎస్ ఎన్ రాజు (బుజ్జి) , రెడ్డి శ్రీనివాసరావు, చేపల శ్రీరాములు, వాసుపల్లి శ్రీనివాసరావు, పోలవరపు పారునాయుడు, శనివాడ జువ్వలానాయుడు, తోట వెంకటేష్ రావి శోభన్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే వరాహ పుష్కరిణి అభివృద్ధి

## - మొక్కలు నాటిన ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘము



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు చెందిన వరాహ పుష్కరణి ని అందరి సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆలయ ఏఈవో నక్కాన ఆనంద్ కుమార్ అన్నారు,. గురువారం వరాహ పుష్కరిణీ ప్రాంగణంలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ ప్రాంత వైద్యులు సంక్షేమ సంఘం(అర్ ఎంపీ )ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.. దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వరాహ పుష్కరిణి అభివృద్ధికి ఆలయ ఈఓ సూర్యకళఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు,,, గౌరవ అతిథిగా హాజరైన అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి,వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ వరాహ పుష్కరిణి ని పర్యావరణ ప్రాంతం గా తీర్చి దిద్దాలని ఈఓని తాను ఇప్పటికే కోరడం జరిగింది అని పేర్కొన్నారు..పుష్కరిణి అభివృద్ధికి దేవస్థానం పూర్తి స్థాయిలో కృషి చేయాలని కోరారు,, భక్తుల తొలుత ఈ వరాహ పుష్కరణీ లో పుణ్యస్నానమాచరించి ఆ తర్వాతే సింహాద్రి అప్పన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.. అటువంటి పుష్కరణి ని అందంగా తీర్చిదిద్దినట్లు అయితే భక్తులతో పాటు స్థానిక పరిసర గ్రామాల ప్రజలు కూడా ఇక్కడ సేద తీరే అవకాశం ఉందన్నారు,, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంఘము జోషి,కార్యదర్శి లోగిశ గణేషు మాట్లాడుతూ వైయస్ రాజశేఖరెడ్డి హయాంలోనే తమకు మేలు చేసే విధంగా జీవో ఇవ్వడం జరిగిందన్నారు... ఎంతో మంది అర్‌ఎంపీ వైద్యులుకి ఆ జీవో ద్వారా మేలు పొందడం జరిగిందన్నారు,,అనంతరం వైస్సార్ కి ఘనంగా నివాళులు అర్పించారు.పలువురు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమం లోదేవస్థానం అధికారి ముద్దాడ వెంకట రమణ,సంఘం ఇంచార్జి ఆకుల శ్రీనివాస్,ప్రెసిడెంట్ బాల శశంకర రావు, కళ, రంగారావు,పూర్ణ,పద్మావతి తదితరులు పాల్గొన్నారు..



*మహానేత, ఉమ్మడి అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి సందర్భంగా విశాఖ నగర కాంగ్రెస్ అధ్వర్యంలో మహానేతకు నివాళులు అర్పించి పేదలకు పళ్ళు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ నగర అధ్యక్షులు సంకు వెంకటేశ్వరరావు,డీసీసీ అ్యక్షుడు భోగి రమణ,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు రుతుల శ్రీరామ్మూర్తి, సిటీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునందా,ఆంధ్ర రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివకుమార్, బోరాడ వెంకటరమణా, కస్తూరి వెంకట్రామన్,పిసిసి కార్యదర్శి సుధాకర్, విపిన్ కుమార్,వరలమ్మ ,ఎండీ ఆర్శద్,లాయర్ శ్రీనివాస్ పాల్గొనటం జరిగింది.*

## జగదాంబ సెంటర్లో
# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు
### పేదలకు వస్త్రాలు, నిత్యవసర సరుకులు పంపిణీ



విశాఖపట్నం : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గురువారం విశాఖ దక్షిణ నియోజక వర్గం జగదాంబ సెంటర్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యవజన విభాగం కార్యదర్శి, 29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు పీతల వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం నియోజక వర్గం వైకాపా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముందుగా వైయస్సార్ శిలా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యవజన విభాగం కార్యదర్శి,29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు పీతల వాసు ఆర్థిక సౌజన్యంతో సామాజిక సేవలో భాగంగా 29వ వార్డు ప్రకాశరావు పేట, దిబ్బలపాలెం, చందక వీధి, దండుబజార్ తదితర ఏరియాల్లో పేద మహిళలకు, ప్రజలకు వస్త్రాలు, నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వితరణగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన అందరికీ అనేక రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం శోభిల్లుతుందని, అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం వైయస్సార్ కాంగ్రెస్ తరపున పేద ప్రజల కోసం సామాజిక కార్యక్రమాలు విరివిగా చేయబడుతున్న మన్యాల శ్రీనివాస్ యాదవ్, పీతల వాసు ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ, వార్డ్ వైకాపా కార్పొరేటర్ నారాయణ రావు, జీవీఎంసీ మాజీ కార్పొరేటర్ ఎక్స్ అఫీషియో సభ్యుడు మహ్మద్ షరీఫ్ మాజీ కార్పొరేటర్ అనురాధ, మహిళా నాయకురాలు బేగం, నాగవంశం డైరెక్టర్ కనకల ఈశ్వర్, పార్టీ నాయకులు కోరాడ సురేష్, బెవర మహేష్, అడపా శివ , గండి అప్పల రాజు, అరుగుల రాజు, మౌళి, తుపాకుల రమేష్, సంతోష్, పీతల తేజ కాయత సతీష్, మైలీపిల్లి శివ, ఎర్రజీ, సారిపల్లి రమణ, శివపండు టీమ్, సారిపిల్లి పండు, కనకాల రాజు అరుణ శ్రీ, రామలక్ష్మి, రెహాన ,కొండ బాబు గొలగాని శివ సింగంపల్లి తాతారావు పాల్గొన్నారు.

# శానిటరీ సిబ్బందికి ఆనందయ్య మందు పంపిణీ



అన్నవరం : అన్నవరం సత్యదేముని దేవస్థానం లో వివిధ కాటేజీ ల వద్ద బహిరంగ మూత్రశాలలు వద్ద పనిచేసే శానిటరీ సిబ్బందికి దేవస్థానం అధికారుల సూచనల మేరకు శానిటరీ ఇన్ స్పెక్టర్ టి. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆనందయ్య మందును పంపిణీ చేయడం జరిగింది.

దేశంలోని, ఇతర రాష్ట్రాల లోని వివిధ ప్రదేశాల నుండి సత్యదేముని దర్శనాలు కు వచ్చే భక్తుల నుండి ఎటువంటి కరోనా మహమ్మారి సోకకుండా ఇక్కడ పనిచేసే శానిటరీ ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉచిత వ్యాక్సిన్ లు వేయించుకోవడం జరిగింది. కరోనా వ్యాప్తి నుండి రక్షణకై స్థానిక శాసనసభ్యుల విన్నపం ప్రకారం తీసుకువచ్చిన ఆనందయ్య మందును నియోజక వర్గంలో ప్రజలకు పంపిణీలో భాగంగా కొండపై పనిచేస్తున్న శానిటరీ ఉద్యోగులకు కూడా మందును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ సీనియర్ అసిస్టెంట్ ఎం. రామకృష్ణ , klts సైట్ మేనేజర్ పి.బాబూరావు సూపర్ వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ 72వ జయంతి వేడుకలు



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో గురువారం వైయస్సార్ 72వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని నల్లగొండ గ్రామంలో కొయ్యూరు మండల వైసిపి అధ్యక్షులు జల్లి బాబులు ఆధ్వర్యంలో వైయస్.రాజశేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, పిఎసిఎస్ చైర్మన్ అప్పన గజ్జయ్యదొర, జెడ్పీటీసీ అభ్యర్థి వార నూకరాజు, కొయ్యూరు మండల సర్పంచులు, మండల నాయకులు బడుగు రమేష్, సుమర్ల సరస్వతి, గాడి సత్తిబాబు, కొప్పు రాజులమ్మ, బిడిజన అప్పారావు, పొట్టిక పోతురాజు, గాడి అచ్చిరాజు, కాళ్ళ వనుంబాబు, ధోని బాబ్జి, బల్లా ప్రసాదు, కొప్పు రమేష్ వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల దినోత్సవం జరుపుకొనే హక్కు
# వైసీపీ ప్రభుత్వానికి లేదు : కార్పొరేటర్ పీవీ



సింహాచలం : రైతు దినోత్సవం సందర్భంగా 98 వ వార్డ్ కార్పొరేటర్ పీవీ నర సింహ సోషల్ మీడియా వేదిక ద్వారా మాట్లాడుతూ రైతులను ఈ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేసిందన్నారు, రైతు భరోసా క్రింద ఒకే విడతలో మే నెలలో 12,500 పెట్టుబడి సాయం కింద ఇస్తామని చెప్పి మూడు విడతలుగా 7500 ఇస్తూ పీఎం కిసాన్ కింద 6000 వేలు కలుపుకొని వైసీపీ ప్రభుత్వం ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటు రైతులకు 5500 ఎగనామం పెట్టారని అది కూడా ,కౌలు రైతులకు లబ్ది చేకూరడం లేదు మరియు అనేక సాకులతో రైతు భరోసా కింద లబ్దిపొందే అర్హులను తగ్గిస్తుంది పేర్కొన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో 24 వేల కోట్లు రుణమాఫీ చేసారని,రైతులకు రాయితీపై డ్రిపులు,రైతు రధాలు ట్రాక్టర్లు, వరికోత మిషన్లు, పంటను ఆడించే మిషన్లు,పావలా వడ్డీకే రుణాలు ఇచ్చిందని కానీ నేడు రైతన్నకు వచ్చే అన్ని పథకాలు నిలిపేసి మూడు విడతలుగా ముష్టిగా అరకొరగా ఇస్తూ వందల కోట్లతో పేపర్ ప్రకటనలతో ప్రచారాలు చేసుకుంటు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కనీసం ప్రభుత్వం రైతన్నలు పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధరలేక రోడ్లపైన పంటను పడేసిన సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో చూసాం ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాదని, రైతుల వెన్ను విరిచే ప్రభుత్వమన్నారు.

నేడు ఈ ప్రభుత్వానికి రైతుల దినోత్సవం జరుపుకునే హక్కు లేదన్నారు, రైతులకు కావాల్సిన ఎరువుల ధరలు అమాంతం పెంచేసి, రైతుల నడ్డి విరు స్తున్నారు, నేడు రైతు దినోత్సవం కాదు.. రైతు దగా దినోత్సవమని సోషల్ మీడియా వేదిక గా మండిపడ్డారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, నూనెలు, శానిటైజర్ లు పంపిణీ
### దివంగత ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా కుట్టు మిషన్లు వితరణ





నర్సీపట్నం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నర్సీపట్నం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సబ్బులు నూనెలు శానిటైజర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే అనేక పర్యాయాలు కరోనా నేపథ్యంలో అన్ని వర్గాల వారికి సహాయం చేస్తూ వస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, జి ఎన్ ఆర్ తో పాటు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ కనకారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముందు వీరంతా సానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# 55 వ వార్డులో వైఎస్ఆర్ జయంతి వేడుకలు



విశాఖసిటీ : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గురువారం 55వార్డు ధర్మానగర్లో 55వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ, ఆధ్వర్యంలో డా వై.యస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, గుజ్జువెంకటరెడ్డి, దుప్పలపూడి శ్రీనివాసరావు, కె.పి.రత్నాకర్, వై.సిదార్థ, జుంజూరు గోవింద్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, బద్రి, సురేష్, రవి, లక్ష్మి, యం.డి గౌస్తదితరులు పాల్గొన్నారు.

# తామరంలో రైతు భరోసా కేంద్రం ప్రారంభం



మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలోని తామరం గ్రామంలో సర్పంచ్ గొంతిన చెల్లారత్నం ఆధ్వర్యంలో నూతన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయశ్శాఖ సంచాలకులు జిఎన్.లీలావతి మాట్లాడుతూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలతో పాటు ఎరువులు, విత్తనాలు ఈ కేంద్రం ద్వారా పొందవచ్చునన్నారు. రైతులు అందరూ రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడిఇ వి.మోహన్రావు, వ్యవసాయాధికాఇర సిహెచ్.చిరంజీవి, తహశీల్దార్ రాణీఅమ్మాజి, ఎంపిడిఒ అరుణశ్రీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 44వ వార్డులో నిత్యావసర సరుకులు పంపిణీ



అక్కయ్యపాలెం : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గ్రేటర్ 44వార్డు అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణమండపంలో 44 వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు చేతుల మీదుగా పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,గుజ్జు వెంకటరెడ్డి,అభిబ్,గోపి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు జన బాంధవుడు రాజన్న

- దేవరాపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు
- రైతు దినోత్సవం సందర్భంగా రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం
- విస్తృత కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు





దేవరాపల్లి : రైతు బాంధవుడు రాజన్నని ఆయన రైతులకు అందించిన సేవలు ఎనలేనివని ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలగొట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. అంతకుముందు ఆయన వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ హయంలో రైతులకు వ్యవసాయం పండగల జరిగిందని, ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన లో అదే తరహాలో రైతులకు అన్ని వసతులు సమకూర్చే విధంగా పని చేస్తున్నారన్నారు. మండలంలోని కొత్తపెంట, నాగయ్యపేట, వేచలం మామిడిపల్లి, చింతలపూడి, దేవరా పల్లి, రైవాడ, ఏ. కొత్తపల్లి, తెనుగుపూడి, గరిసింగి తదితర గ్రామాలలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచులు, వైఎస్సార్ సీపీ నాయకులు సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరాపల్లిలో రైతులకు పవర్ టిల్లర్ ను ఎమ్మెల్యే బూడి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి. మహాలక్ష్మి, తహసీల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, వ్యవసాయ అధికారి ఎంవిఎస్.చలం, ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు, జెడ్పిటిసి అభ్యర్థి కర్రీ సత్యం, మండల వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు బురే బాబురావు, మండల యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయుడు, గోర్రుపోటు సుధారాణి రొంగలి వెంకట్రావు, గూడెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## టోకురు పంచాయితీని పచ్చని చెట్లతో ఉంచడం నాలక్ష్యం

### టోకురు సర్పంచ్ కిల్లో మోస్య



అనంతగిరి : టోకురు పంచాయతీ పూలుగుడ గ్రామంలో గురువారం ఉన్న చెత్తకుండి సంపద కేంద్రం లో సర్పంచ్ అధ్యక్షతన వార్డు సభ్యులు వాలంటీర్లు ఆశ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు అంతకు ముందు పంచాయతీ కార్యదర్శి టీ, లక్ష్మీ గ్రామ పెద్దలతో కలిసి మొక్కలు నాటారు అనంతరం సర్పంచ్ కిల్లో మోస్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మనం అందరం కలిసికట్టుగా గ్రీన్ టోకురే లక్ష్యంగా పని చేయాలని మన గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు అనంతరం గ్రుహ లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గెమ్మెల నర్సన్న వార్డు సభ్యులు వాలంటిర్లు ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కొర్ర గురు సేవలు మరువలేనివి

అనంతగిరి : అనంతగిరి మండలంలోని కాశీపట్నం బ్రాంచి లో సబ్ స్టాఫ్ గా విధులు నిర్వహిస్తున్న కొర్రగురు సేవలు మారువలేనివి అని ఎస్ బి ఐ బ్రాంచి మేనేజర్ జేమ్స్ గ్లాడ్సన్ అన్నారు.గురు బదిలీ పై కించుమండ బ్రాంచికు వెళ్లడం బాధగా వుందని అయితే ఎక్కడ ఉన్నా ఆయన శక్తి వంచన లేకుండా పనిచేస్తారని బదిలీ అన్నది సర్వ సాధారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నాయుడు,అకౌంట్ ఆఫీసర్ రామనమూర్తీ,పైడిరాజు,కాష్ ఆఫీసర్ సంతోష్,సిబ్బంది కృష్ణ,బిసిపోయింట్ నిర్వాహకులు సంజీవ్,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం ఉప్పినివలస గ్రామంలో వై సి పి పార్టీ దురాగతానికి, అహంకారంకు నిదర్శనంగా నిలిచిన దాడిలో తీవ్రంగా గాయపడిన వారికి న్యాయం చేయాలని వారి కుటుంబాలతో సహా గురువారం శ్రీకాకుళం జిల్లా ఎస్ పీ ని శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు , ఆముదాలవలస మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ కలుసుకుని ఆయా కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని మరియు జిల్లాలో మరెక్కడా ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని విన్నవించారు. అలాగే ఎస్ పీ ని కలసిన వారిలో బూర్జ మండల మాజీ జడ్పీటీసీ అన్నెపు రామకృష్ణ మరియు టీడీపీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకులు

### ముఖ్య అతిథిగా దివాకర్ కౌశిక్ హాజరు



పరవాడ : నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషమ్ ఎన్టీపిసి అవిర్భావ దినోత్సవ వేడుకులు గురువారము ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రూపు జనరల్ మేనేజర్ దివాకర్ కౌశిక్ హజరైన్నారు. అనంతరము అయన చేతులు మీదగా జెండా ఎగరువేసారు. అనంతరము అయన మాట్లడుతూ సియస్ అర్ నిదుల్లో బాగంగా ఎన్టీపిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించింది అని తెలిపారు. ఎన్టీపిసి అవిర్భావ దినోత్సవ సందర్భంగా బౌతిక దూరము పాటిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్టీపిసి ఉద్యోగులు మరియు పిఅర్వో మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో ఘనంగా డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి దినోత్సవం




అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా అన్నవరం స్దానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రైతు బాంధవుడు,అపర భగీరథుడు, విద్యా ప్రదాత, ఆరోగ్యశ్రీ సృష్టికర్త అయినటువంటి దివంగత ముఖ్యమంత్రి కీ.శే.డాక్టర్ వైఎస్.రాజ శేఖర్ రెడ్డి 72వ జయంతి రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దడాల సతీష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా వైయస్.రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ వైయస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి వైయస్ఆర్ 72వ జయంతి కార్యక్రమాలు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్దానిక గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల. కుమార్ రాజా, ఉప సర్పంచ్ బొబ్బిలి. వెంకన్నబాబు పాల్గొని వైయస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో దారా. వెంకట రమణ, సింగంపల్లి, రాము, మెరపల.చందర్రావు, బండారు ముత్యాలరావు, ఆశిన శ్రీనివాస్, పలివెల కొండలరావు, అల్లాడ సూరి బాబు, యాళ్ళ భాస్కర్ రావు, రాజా, చిట్టిబాబు.పలివెల. సతీష్, సోము గౌరీశంకర్, తాటిపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఘాట్ రోడ్డులో రక్షణ గోడలు లేక పొంచి ఉన్న ప్రమాదం





అనంతగిరి : చిలకలగెడ్డ నుండి అరకు వెళ్లే వరకు రోడ్డుకు ఇరువైపుల నీటితో గుంతల మయం అవుతుంది రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు సరిగా లేక ప్రమాదమూ పొంచి ఉంది.రోడ్డుకు ఇరువైపులా చెట్లతో అక్కడక్కడ కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనచోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎటునుంచి ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు వాహనదారులు తమ యొక్క ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రహదారులు భవనాలు శాఖవారు దీనిపై తగే జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ సమస్యల వల్ల ఘాట్ రోడ్డులో ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని వాహనం చోదకులు ప్రజలు కోరుతున్నారు.

## లంకెలపాలెం కోపరేటివ్ బాంక్ చైర్మన్ గా బురద అప్పలరాజులి (రాజు)



పరవాడ : లంకెలపాలెం కోపరేటివ్ బాంక్ చైర్మన్ గా పరవాడ మండలం వాడచీపురు పల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వినర్ బురద అప్పలరాజు (రాజు)ను పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు లంకెలపాలెం కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది, త్రి సభ్య కమిటీ భాగంగా డైరక్టర్లుగా మండలంలోని తాణాం గ్రామానికి చెందిన చీపురుపల్లి సుందరరావు,కన్నూరు గ్రామానికి చెందిన మడక సూరిబాబులను ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటే ఉండి పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిసలు శ్రమిస్తూ వారి వారి గ్రామాల్లో పార్టీని పటిష్ట పరుస్తూ అదీప్ రాజ్ విజయంలో కీలకంగా వ్యవహరించారు. మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా నిజమైన కార్యకర్తలగా సేవలందించిన బురద అప్పలరాజు( రాజు)ను,చీపురుపల్లి సుందరరావు,మడక సూరిబాబులకు లంకెలపాలెం కోపరేటివ్ బాంక్ పాలకవర్గంలో చోటు కల్పించడం పట్ల మండల వైకాపా శ్రేణులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ పదవులను కట్ట బెట్టడంలో కీలకంగా వ్యవహరించినపెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ గారికి,వైకాపా సెంట్రల్ కమిటీ సభ్యులు పైలా శ్రీనివాసరావు కి ,పరవాడ మండలం జెడ్పటిసి అభ్యర్ధి పి.ఎస్.రాజుకి ఈ సందర్బంగా బురద అప్పలరాజు(రాజు), కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

## దిశాయాప్ మహిళలకు ఒక రక్షణ కవచం

### పరవాడ సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్



పరవాడ : దిశా యాప్ మహిళళలకు ఒక రక్షణ కవచం లాంటిది అని పరవాడ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.గురువారము స్దానిక డ్వాక్రా కార్యాలయం వద్ద మహిళలుచే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ రమేష్ హజరైనారు.

అనంతరము ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లడుతూ దిశాయాఫ్ పై అవగాహన కల్పించారు.గ్రామంలో మిత్రులరోల్ గురించి వివరించారు. మహిళా పోలీసులు సిహెచ్ పద్మమరియు కె. శశికళ దిశాయాప్ ను అందరూ చేత ఇన్ స్టాల్ చేయించారు. ఈకార్యక్రమంలో ఎపిఎమ్ జి.సాయి రమేష్, సిసిలు జయలక్ష్మి,బాలవిజయ,వీరు నాయుడు, ఉమా ప్రసాద్, మండల సమఖ్య అద్యక్షుల నాగలక్ష్మి కార్య దర్శి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని రైతు దినోత్సవం గా జరుపుకొంటున్నాం : ఎమ్మెల్యే అధీప్ రాజ్

### సబ్బవరం మండలంలో రాజన్నకు ఘన నివాళి



సబ్బవరం: నేడు రాష్ట్రవ్యాప్తంగా రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరువు కొంటున్నామని పెందుర్తి %మీూా% అదీప్ రాజ్ పేర్కొన్నారు మూడు రోడ్ల కూడలిలో గురువారం దివంగతనేత రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే అధీప్ రాజ్ పాల్గొన్నారు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు తినిపించుకొన్నారు అమృతపురం రైతు దినోత్సవ సభలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడన్నారు,పేదలపక్షపాత అని విద్యార్థుల చదువు కొరకు ఫీజు రియంబర్సుమెంటు ప్రవేశ పెట్టారని తద్వారా డాక్టర్లు,ఇంజినీయర్లు అని ఆయన మహానుబావుడని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అన్నారు. ఆయన తనయుడు మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆయన అడుగు జాడల్లో పయనిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసారన్నారు రైతులకు అండగానిలుస్తూ రైతుభరోసా పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు ఈ కార్యక్రమంలో వనం అచ్చింనాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, తుంపాల అప్పారావు,గొర్లె అచ్చింనాయుడు, మండల సముద్రం,బైలపూడి దేముడు, సబ్బవరపు సత్యనారాయణ(బుజ్జి),వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల పద్మ,పళ్ళ కృష్ణ, కర్రిబాబు,దెడ్డెం పద్మ, టి. శేఖర్,వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కుప్రైవేటీకరణకు విడుదలచేసిన న్యాయ, లావాదేవీ సలహాదారు బిడ్స్ ఉపసంహరించాలి

- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి.
- అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం వేయాలి.

-సిపిఐ(ఎం) డిమాండ్

విశాఖపట్నం : కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు విక్రయానికి న్యాయసలహా దారు (లీగల్ అడ్వయిజర్), లావాదేవీ సలహాదారుల (ట్రాన్జక్షన్ అడ్వయిజర్) నియామకానికి బిడ్స్‌ను విడుదలచేసింది. ఈ చర్యను సిపిఐ(ఎం) గ్రేటర్‌విశాఖనగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇది ఆంధ్ర జాతిమీద జరుగుతున్న దాడి అని సిపిఐ(ఎం) భావిస్తున్నది. తక్షణం ఈ బిడ్స్‌ను ఉపసంహరించాలని కేంద్ర బిజెపి సర్కారును డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసింది. జివిఎంసి కూడా తీర్మానం చేసింది. పలుమార్లు కేంద్ర మంత్రులకు, ప్రధాన మంత్రికి ముఖ్యమంత్రి ఉత్తరాలు రాయడంతో పాటు రాయభారాలు కూడా నడిపారు. అయనా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి చర్యలు వేగవంతం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిరచాలి. ఈ బిడ్స్ ఉపసంహరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని కేంద్రాన్ని హెచ్చరించాలి. వెంటనే అఖిలపక్ష పార్టీల సమావేశం జరిపి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టాలి. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వై.ఎస్.ఆర్.సి.పి, టిడిపి ఎంపిలు పార్లమెంట్‌ను స్తంభింపజేయాలని సిపిఐ(ఎం) పార్టీ కోరుతున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రంపై కక్షతో వ్యవహరిస్తున్నది. స్పెషల్ స్టేటస్ ఇవ్వలేదు. విశాఖకు రైల్వేజోన్ నేటికి కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ఏకంగా స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి పెట్టటం దేశద్రోహచర్య. ఉత్తరాంధ్ర బిజెపి ఎంఎల్‌సి ఇప్పటికైనా రాజీనామాచేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

## ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



విశాఖపట్నం : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె .రాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మరపురాని మహా నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కె కె రాజు గారు కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి సుబిక్ష పాలన స్వర్ణ యుగాన్ని తలపించినదని ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇల్లులు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు అనేక సంక్షమ పదకాలు ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్ర లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అదే స్ఫూర్తితో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్ ,కాశీవిశ్వనాధ్ ,భరణికాన రామారావు,పేడాడ రమణి కుమారి,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ కంపా హనుక్,అల్లు శంకర రావు,స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ వావులపల్లి ప్రసాద్,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సారిపిల్లి గోవింద్,యస్.పద్మా రెడ్డి,ఆళ్ళ లీలావతి,కంటిపాము కామేశ్వరి,రెయ్యి వెంకట రమణ,చల్లా రజిని,కె.వి.యన్ శశికళ,మాజీ కార్పొరేటర్లు సేనాపతి అప్పారావు,జి. వి.రమణి, కె.వెంగలరావు,పాలరావు,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,నీలి రవి,కె.పిరత్నాకర్, పి.సునీత, దుప్పలపూడి శ్రీనివాస రావు,బి.సి కార్పొరేషన్ చైర్మన్ పి.సుజాత,బి. రాధ, తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడి సాధించాలి



శ్రీకాకుళం (రాజాం) : అధిక దిగబడి సాధించాలనీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ రైతులకు పిలుపు నిచ్చారు. రైతు దినోత్సవము సందర్భముగా రాజాంలో వై.యస్.ఆర్ అగ్రి లాబ్ ను రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గురువారం ప్రారంభించారు. జిల్లాలో 134 రైతు భరోసా కేంద్రాలను, 140 వై.యస్.అర్ యంత్ర సేవా కేంద్రాలను ప్రారంభించారు. రాజాం, ఆమదాలవలస, రణస్థలం, కొత్తూరులలో వై.యస్.ఆర్ అగ్రి లాబ్ ల ప్రారంభించారు. ఒక్కో వై.యస్.ఆర్ అగ్రి లాబ్ ను రూ.61 లక్షలతో, ఒక్కో రైతు భరోసా కేంద్రాన్ని రూ.21.80 లక్షలతో నిర్మించారు. వై.యస్.ఆర్ యంత్ర సేవా కేంద్రాల పరికరాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఉప ముఖ్యమంత్రి క్రిష్ణ దాస్ మాట్లాడుతూ రైతుకు ఆత్మ స్థైర్యం కల్పించే ప్రభుత్వం అన్నారు. శ్రీకాకుళం ప్రధానంగా వ్యవసాయక జిల్లా అని తెలిపారు. రైతులు తమ అనుభవంతో యంత్ర పరికరాలు ఉపయోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ముఖ్య మంత్రి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సమర్ధవంతంగా పాలిస్తున్నరని చెప్పారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతు రైతు దినోత్సవము రైతులకు పండగ రోజు అన్నారు. రాజశేఖరరెడ్డి వ్యవసాయాన్ని పండగ చేశారని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయమే సంస్కృతిగా మలచుకొన్నారని చెప్పారు. యంత్ర పరికరాల ద్వారా పెద్ద ఎత్తున వ్యవసాయం చేయాలని యంత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారనీ ఆయన అన్నారు. జిల్లాలో బయలాజికల్ కంట్రోల్ లాబ్ నిర్మిస్తున్నామని తెలిపారు. అర్.బి.కెలలో వ్యవసాయంతో పాటు పశువుల సంభందిత సేవలను అందించడం జరుగుతుందనీ అన్నారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం కానుందని అన్నారు. ముఖ్య మంత్రి వ్యవసాయం పై ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని స్పీకర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు కరిమి రాజేశ్వర రావు, డిసిసిబి మాజీ చైర్మన్ పాలవలస విక్రాంత్, మండల ప్రత్యేక అధికారి దా.జగన్నాథం, మార్కెటింగ్ ఎడి బి. శ్రీనివాస రావు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ప్రియతమా నేత వైఎస్సార్



విశాఖపట్నం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అణగారిన ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు పేర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 53 వ వార్డు వైసీపీ వార్డు కార్యలయంలో వార్డు కార్పోరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో గురువరం నిర్వహిం చిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకల్లో వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు పాల్గొన్నారు .

ఈసందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పులమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కెకె .రాజు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడంతో పాటు పేద, అణగారిన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. అందుకే తెలుగువారి ప్రియమైన నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ .జగన్ సుపరిపాలన అందిస్తున్నారని ముక్యంగా వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, విద్య , వైద్యం అందరికి అందుబాటులో వుండే విదంగా పాలన సాగిస్తున్నారన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పారిశుద్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు.

కార్యక్రమంలో డిప్యుటీ మేయర్ కట్టమూరి సతీష్ , వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి , వార్డు నాయకులు రామరావు , షేక్ .బాజ్జి , సదరం జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు ఒక వరం

## పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు



పరవాడ : జగనన్న గోరుముద్ద పథకం విద్యార్దులుకు ఒకవరమనీ పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అన్నారు. గురువారము పరవాడ గ్రామంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క విద్యార్థికి ఆరున్నర కేజీలు కందిపప్పును, పరవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు చేతులమీదుగా విద్యార్థినీ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిరపురపు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టిన పథకాలలో జగనన్న గోరుముద్ద పథకం చాలా మంచిపథకమనీ కొనియాడారు. విద్యార్థులకు పౌష్ఠికాహారం ఒక రోజు ఇచ్చే మెనూ, అలాగే వారానికి ఒక మెనూ ఇవ్వడం మంచి విషయమని, పేద విద్యార్థులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు సభ్యులు సిరిపురపు రాజేష్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్లో ఆదిత్య విద్యార్థుల విజయకేతనం



విశాఖసిటీ : ఇన్ఫోసిస్ కంపెనీ వారు వర్చువల్ పద్దతిలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాల నుండి 26 విద్యార్థులు ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ పర్సన్స్ గా ఎంపికయ్యారు. వీరికి వేతనం సంవత్సరానికి రూ. 2,22,000 ఉంటుంది. వీరు డిగ్రీ పూర్తి అయిన తరువాత 2021 సంవత్సరంలో ఉద్యోగాల్లో ప్రవేశిస్తారు. ఎంపిక అయిన విద్యార్థులకు ప్లేస్ మెంట్ ఆఫీసర్ టి. సింహాచలం, వైస్ ప్రిన్సిపల్ డి.వి.వి. ఫణి కూమార్ మరియు అధ్యాపకుల సహయ సహకారాలతో స్పెషల్ ట్రైనింగ్ క్లాస్లను నిర్వహించి వారి విజయానికి కారకులయ్యారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.ఎన్. శేషా రెడ్డి గారు ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందిచారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా. ఎన్.సుగుణా రెడ్డి, ఆకడమిక్ డైరక్టర్ డా. బి.ఇ.యల్ నాయుడు, మరియు ప్రిన్సిపల్ కె.మురళీ మోహన్ రావు విద్యార్థులను ఉద్దేశిస్తూ డిగ్రీ స్థాయిలోనే ఒక ప్రముఖ సంస్థలో ఎంపిక కావటం అభినందనీయమని తెలిపారు.

### 10కేజీల గంజాయి పట్టివేత: నిందితుడు పరారీ

కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర



కొయ్యూరు : కొయ్యూరు మండలం కాకర పాడు చెక్ పోస్ట్ వద్ద ద్విచక్ర వాహనం తరలిస్తున్న 10కేజీల గంజాయిని పట్టుకున్నామని ఎస్సై దాసరి నాగేంద్ర తెలిపారు. ఏపి 39 ఎఫ్ 4813 నెంబరు గల స్కూటీపై గంజాయిని తరలిస్తూ ఒక వ్యక్తి స్కూటీ, గంజాయిని వదిలి పరారయ్యాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 21వవార్డులో మహానేత వైస్సార్ జన్మదిన వేడుకలలో వంశీకృష్ణ శ్రీనివాస్





విశాఖపట్నం : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వైసీపీ వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ 21 వార్డ్ కార్యాలయంలో మహానేత చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహానేత జన్మదినం సందర్భంగా ఫ్రంట్ లైన్ వర్కర్స్ కు అక్షయపాత్ర వారి సహకారంతో ఏర్పాటు చేసిన నిత్యావసర వస్తువులను అందజేశారు.

వంశీ కృష్ణ మాట్లాడుతూ మహా నేత వైస్సార్ ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్ర వేశారని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసి సుస్థిర స్థానం పొందారని అన్నారు. కార్య క్రమంలో అక్షయపాత్ర స్వామిజీ, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## 24వ వార్డు పార్టీ కార్యాలయంలో

# డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



మద్దిలపాలెం : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ లిడాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గురువారం 24వ వార్డ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వార్డ్ కార్పొరేటర్, ఉత్తర నియోజకవర్గం మహిళా అధ్యక్షరాలు సాడి పద్మారెడ్డి ఆద్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాడి పద్మారెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మరపురాని మహా నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, రాజశేఖర్ రెడ్డి సుబిక్ష పాలన స్వర్ణ యుగాన్ని తలపించినదని ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇల్లులు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు అనేక సంక్షమ పదకాలు ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్ర లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అనంతరం సాడి పద్మారెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ చిరస్మరణీయులు

## చెర్లోపాలెం సర్పంచ్ శిరీషా



వైయస్సార్కు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నాతవరం : దివంగత మహానేత వైయస్సార్ చిరస్మరణీయులని నాతవరం మండలం చెర్లోపాలెం సర్పంచ్ శిరీషా అన్నారు. దివంగత, ప్రజానేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్రెడ్డి 72వ జయంతిని పురస్కరించుకొని గురువారం చెర్లోపాలెం రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ శిరీషా ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజశేఖర్రెడ్డి 108, ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువచ్చి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు రైతుపక్షపాతిగా నిలబడి రైతు సేవ కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాకిరెడ్డి వెంకట రమణ, పంచాయతీ ఉప సర్పంచ్ రాజాన సన్యాసి నాయుడు, పంచాయతీ బోర్డు సభ్యులు, గ్రామ వీఆర్వో రమేష్, సచివాలయ కార్యదర్శి లోవరాజు, సచివాలయ సిబ్బంది వసుంధర, పద్మ, రమణారావులు, సచివాలయ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతులకు వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు

**మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్**



పాడేరు : హుకుంపేట మండలం కొంతెలి పంచాయతీ కొంతేలి గ్రామంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ అనంతరం బీడు మారిపోయిన పొలాలకు వెళ్లి పరిశీలించారు అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదండి గిరిజన ప్రాంతంలో పేద గిరిజనులకు ఉచిత విత్తనాలు ఎరువులు కనీసం అందించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది సకాలంలో ఎరువులు విత్తనాలు ప్రభుత్వం అందించకపోవడం వల్ల పక్కనున్న ఒరిస్సా రాష్ట్రానికి కి వెళ్లి తెచ్చుకుంటున్నారని ఇది మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పనితీరు రైతులకు ట్రాక్టర్లు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని రైతులకు ఏం చేశారని సంబరాలు జరుపుకుంటున్నారు ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది రైతులకు విత్తనాలు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల బీడు భూములుగా మారిపోతుందని ప్రభుత్వం స్పందించి రైతులకు ఉచితంగా విత్తనాలు. ఎరువులు. ట్రాక్టర్లు. ట్రీల్లర్లు ఇవ్వాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తులసి రావు ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం సర్పంచులు బాకూరు వెంకటరమణ తమర్ల సత్యనారాయణ పాండురంగస్వామి మాజీ సర్పంచ్ కామేశ్వరరావు ఎంపీటీసీ అభ్యర్థి శశిభూషణ్ నాయుడు మాజీ సర్పంచ్ వెంకట్రావు బొడ్డ శ్యామ్ రాంబాబు ఉప సర్పంచ్ రమేష్ అలియాస్ జడేజా సన్యాసి నాయుడు బాబ్జి కొండ బాబు తదితంరైతులు పాల్గొన్నారు

# మహానేతకు ఘన నివాళులు అర్పించిన నగర మేయర్





విశాఖపట్నం : మహా నేత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి స్వర్గీయ డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి సందర్భంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటు వంటి రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహా నేత ఆంధ్రుల ఆరాధ్య దైవము, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అయిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఈ ధరణి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉంటారని, ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి, ప్రజలకు ఎనలేని సేవ చేశారని, విశాఖ అభివృద్ధికి మూలకారకుడు అని, విశాఖకు ఎన్నో ప్రాజెక్టులను ప్రారంభించి విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.



*ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, డా .వై .యస్ .రాజశేఖర్ రెడ్డి 72 వ జన్మదిన మహోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్.సి.పి లీగల్ సెల్ కోర్ కమిటీ చైర్మన్ జి.యం.రెడ్డి వైయస్ఆర్ లీగల్ సెల్ ప్రతినిధి కరణం కృష్ణ, ఆధ్వర్యం లో విశాఖ సిటీ పోతినమల్లయ్యపాలెం దగ్గర వున్న " సన్ ఫ్లవర్' అనాధ శరణాలయం లో వున్న పిల్లలకు భోజనం, పళ్ళు , ఫలహారాలు పెట్టటం జరిగింది , అలాగే ఆ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో గతం లో లీగల్ సెల్ లో పనిచేసిన సీనియర్ నాయకులు పాల్గొనటం జరిగింది. వీరితో పాటు పలువురు న్యాయవాదులు కూడా పాల్గొనటం జరిగింది.*

# ఢిల్లీలో అనాధాశ్రమంలో ఘనంగా వైయస్ జయంతి వేడుకలు

- అనాధ బాలురు, మహిళలకు అన్నదానం, వస్త్ర దానం



న్యూఢిల్లీ : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 72వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఢిల్లీలోని బాల్ సహయోగ్‌లో అనాధ బాలలు, మహిళల సమక్షంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకులు వి.విజయసాయి రెడ్డి, పార్టీ లోక్ సభాపక్ష నాయకులు పీవీ మిధున్ రెడ్డి, లోక్ సభలో పార్టీ విప్ మార్గాని భరత్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. అనంతరం వారు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డికి పుష్పాంజలి ఘటించారు.

వైఎస్ 72వ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను విజయసాయి రెడ్డి బాల్ సహయోగ్‌లోని అనాధ చిన్నారుల చేత కట్ చేయించారు. అనంతరం అనాధ బాలురు, మహిళలకు నూతన వస్త్రాలు, చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు దేశ చరిత్రలో ఒక అధ్యాయంగా మిగిలిపోయాయని అన్నారు. సంక్షేమానికి ఆయన కొత్త నిర్వచనం చెప్పారని అన్నారు. నిరు పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం వైఎస్ నిరంతరం తాపత్రయపడుతుండేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన తండ్రి బాటలోనే పయనిస్తూ ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని అన్నారు.



# తెలుగు ప్రజల గుండెల్లో దైవంగా నిలిచే వ్యక్తి డాక్టర్ వైయస్ఆర్

- సుదీర్ఘ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చిన వ్యక్తి
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్
- విశాఖ నగర పార్టీ కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు



మద్దిలపాలెం : ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాలతో ప్రజల గుండెల్లో దైవంగా నిలిచిన వ్యక్తి, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి అని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా విశాఖ పార్టీ కార్యాలయంలో వైకాపా నగర అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అవంతి శ్రీనివాస్ వైఎస్ఆర్ చిత్రపటానికి మంత్రి నివాళులు అర్పించారు. అనంతరం బీచ్ రోడ్డులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ఉమ్మడి రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చిన వ్యక్తి వైఎస్ఆర్ అని మంత్రి అన్నారు. పేదల కోసం వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఎందరికో ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్ఆర్ కేవలం 5ఏళ్ల రెండు నెలలే సీఎంగా పనిచేసినా 50 ఏళ్ల ఘనకీర్తి సొంతం చేసుకున్నారని అన్నారు. రైతు రుణమాఫీతో రైతులకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని కొనియాడారు. తెలుగుదనానికి నిలువెత్తురూపంగా వైఎస్ఆర్ నిలిచారని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. పేదల కోసం వైఎస్ ప్రవేశపెట్టిన పథకాలను నిర్వీర్యం చేసిన వ్యక్తిగా చంద్రబాబునాయుడు నిలిచిపోయారని అన్నారు. తండ్రి ఆశయాలను సీఎం జగన్ సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. రాజన్న కలలుగన్న రైతన్న రాజ్యాన్ని సీఎం జగన్ ఆచరణలోకి తీసుకొచ్చారని అన్నారు. ప్రజల గుండెల్లో మహనీయులుగా నిలిచిన వ్యక్తుల్లో వైఎస్ఆర్ ముందువరుసలో ఉంటారని.. ఆయన కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా విశాఖ పార్టీ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమాన్ని మంత్రి ముత్తంశెట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరివెంకట కుమారి, రెహమాన్, వాసుపల్లి గణేశ్ కుమార్, ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె .రాజు మల్లా విజయప్రసాద్, గ్రేటర్ కార్పొరేటర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మరపురాని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

- వైయస్ఆర్ ఆశయ సాధన కోసం ప్రతిక్షణం - ప్రజాహితం గా పాలన సాగిస్తున్న తనయుడు వైయస్ జగన్
- 14 వ వార్డులో ఘనంగా వైయస్ఆర్ జన్మదిన వేడుకలు
- జీవీఎంసీ పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు,పళ్ళు పంపిణీ చేసిన కటారి అనీల్ కుమార్ రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు అదేశాలతో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర రెడ్డి 72వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భగా 14వ వార్డు కార్పొరేటర్ కటారి.అనీల్ కుమార్ రాజు జివియంసి మహిళా కార్మికులకు చీరలు, పళ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ మరపురాని మహానేత, చిరస్మణీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి సంక్షేమ పథకాలతో ఆంధ్రుల గుండెల్లో ఆదర్శ నాయకుడుగా నిలిచిపోయారని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం ప్రతిక్షణం - ప్రజాహితం అనే నినాదంతో యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు.

అని కొనియాడారు.

కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కోడూరు సత్యనారాయణ, సుశీల, బల్ల శ్రీనివాస్, స్వరూప్, రాజకుమారి,వడ్డి అప్పన్న, భాషా, విశ్వనాథరాజు, రాజన్ రాజు, హరిశ్రీనివాస్, నంబాల రాజేష్, పృథ్వీ మరియు కార్యకర్తలు హాజరైనారు..

# కోవిడ్-19 మూడవ వేవ్ కొరకు ముందస్తు చర్యలు

## *జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు*

విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ వారి సమావేశ మందిరములో జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం మరియు నోడల్ అధికారులతో సమావేశము జరుపబడినది. అరుణ్ బాబు జాయింట్ కలెక్టర్, విశాఖపట్నం వారు సమావేశమును ప్రారంబిస్తూ విశాఖపట్నం జిల్లాలో కోవిడ్-19 (COVID -19) మూడవ వేవ్ కొరకు ముందస్తు చర్యలలో బాగంగా ఏ అత్యవసర పరిస్థితిని అయినా ఎదుర్కోటానికి ఆక్సిజన్ పడకలు, ఐ.సి.యు. పడకలు మరియు వెంటిలేటర్ పడకలు పెంచవల్సిందిగా నిర్దేశించడమైనది. ఆసుపత్రులలో ప్రభుత్వ విధి విధానాలు, ఆదేశాలు ప్రైవేటు యాజమాన్యాలు తప్పని సరిగా పాటించ వలసిందిగా అదేశించినారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com